GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM • HYDERABAD • BENGALURU
NAAC accredited with A+ Grade

**సిటీ ఎడిషన్**

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం

## విశాఖపట్నం

# ఘనంగా గీతం'వర్సిటి 38వ వ్యవస్థాపక దినోత్సవం

నోబుల్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ మైఖేల్ డబ్ల్యు యంగ్‌కు గీతం అవార్డు అందజేత

దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా కీర్తి ప్రతిష్ఠలు సాధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో ప్రాంగణాలు కలిగిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 38వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం తేది: 11-08-2018న అత్యంత వైభవంగా ప్రముఖుల సమక్షంలో నిర్వహించింది. విశాఖలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన వ్యవస్థాపక దినోత్సవంలో 2017 నోబుల్ బహుమతి గ్రహీతలలో ఒకరైన ప్రొఫెసర్ మైఖేల్ డబ్ల్యు యంగ్ కు గీతం ఫౌండేషన్ అవార్డు క్రింద రూ. 10 లక్షల నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని గీతం అధ్యక్షులు డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి అందచేశారు. ప్రొఫెసర్ మైఖేల్ డబ్ల్యు యంగ్ మనుషులలో నిద్రలేమికి గల కారణాలను జన్యు పరమైన ప్రభావశీలతపై పరిశోధనలు జరుపుతున్నారు. జీవరాశులలో దీనికి సంభందించిన జన్యువును సహితం ఆయన గుర్తించి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి లభిస్తోందని, ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో గీతం విద్యార్థులు ఉన్నత స్థానాలలో ఉన్నారని ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు తెలిపారు. గీతం ద్వారా 190 కు పైగా గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను నిర్వహిస్తున్నామని, దాదాపు 22 వేల మంది విద్యార్థులు, 12 వందల మంది పరిశోధక విద్యార్థులు, గీతం విశ్వవిద్యాలయంలో నేడు ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నారని ఛాన్సలర్ తెలిపారు.మొత్తం 1300 మంది అద్యాపకులు గల గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బోధనతో పాటు పరిశోధనలను ప్రోత్సహించే విధంగా 150 కి పైగా భారీ పరిశోధనా ప్రాజెక్టులను నిర్వహిస్తోందని తెలిపారు.

దేశంలో నాక్ "ఎ+" గ్రేడ్ పొందిన ఏకైక డీమ్డ్ విశ్వవిద్యాలయంగా గీతం కు గుర్తింపు లభించిందని, ఉన్నతవిద్యా రంగంలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నందుకు గాను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని ఈ ఏడాది కేటగిరి '1' విద్యా సంస్థగా గుర్తిస్తూ 'అటానమీ' (స్వయం ప్రతిపత్తి) హోదాను కల్పించిందని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు తెలిపారు. యుజిసి దేశ వ్యాప్తంగా కేవలం 11 డీమ్డ్ విశ్వవిద్యాలయాలకు మాత్రమే ఈ స్వయం ప్రతిపత్తి హోదా కల్పించగా డీమ్డ్ విశ్వవిద్యాలయాలలో గీతం కేటగిరి 1 కింద ఈ స్వయం ప్రతిపత్తి హోదా పొందిందని ఆయన వెల్లడించారు.అటానమీ హోదాతో పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కొత్త తరం నైపుణ్యతతో కూడిన కోర్సులను ప్రారంభించటం, విదేశీ విశ్వవిద్యాలయాలయు చెందిన నిపుణులైన ఫ్యాకల్టీ సభ్యులను నియమించుకోవడం, విదేశీ విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తామని గీతం వైస్ ఛాన్సలర్ ఈ సందర్భంగా ప్రకటించారు.

కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయంలో ఉత్తమ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ముఖ్యఅతిధి చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కు చెందిన ప్రొఫెసర్ పి.వి.వై జయశ్రీ, డాక్టర్ పి.త్రినాధ్‌రావు (హైదరాబాద్), గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ పొఫెసర్ ఆర్. జ్ఞానప్రసూన, గీతం ఆంగ్ల విభాగం (బెంగళూరు) అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మంజుజోషి ఉత్తమ అధ్యాపకులుగా అవార్డు అందుకోగా, భోదనేతర సిబ్బందిలో సీనియర్ అసిస్టెంట్ కె.చంద్రశేఖరరావు, టెక్నికల్ అసిస్టెంట్ ఏ.నర్సింగ్‌రావు,గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సుదీర్ఘ కాలం నుంచి అటెండర్‌గా పని చేస్తున్న కె.గోవిందరాజులు ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్నారు. గీతం వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన బెస్ట్ స్పీకర్ అవార్డు పోటీలలో విజేతలుగా నిలిచిన గీతం ఇంజనీరింగ్ విద్యార్థిని ఏ.అన్నపూర్ణ, గీతం ఎంబిఏ విద్యార్థిని ఫాతిమాజోరా, గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ విద్యార్థిని జాగృతి జయస్వాల్ లకు ముఖ్యఅతిధి బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిధి, నోబుల్ బహుమతి గ్రహితా మైఖేల్ డబ్ల్యు యంగ్ పరిశోధనలపై విద్యార్థులకు పోటీలో విజేతలు సైన్స్ విద్యార్థిని జే.శిరీషా, ఎంబిబిఎస్ విద్యార్థిని వి.గోయల్,ఎమ్.ఎస్సీ విద్యార్థిని కె.అనుష్కా బహుమతులు అందుకున్నారు.

వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. జాతీయతా భావాన్ని ప్రభోదించే వివిధ బృందగానాలతో పాటు శాస్త్రీయ సంగీతాన్ని విద్యార్థులు వీనుల విందుగా వినిపించారు.కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ కె.గంగాధరరావు, గీతం విశ్వవిద్యాలయం ప్రొ వైస్-ఛాన్సలర్‌లు ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ప్రొఫెసర్ ఎన్.శివప్రసాద్, ప్రొఫెసర్ పి.వి.శివపుల్లయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, యుజిసి వ్యవహారాల డైరక్టర్ ప్రొఫెసర్ సిహెచ్.రామకృష్ణ, గీతం కార్యదర్శి బి.వి.మోహన్‌రావు, కోశాధికారి బి.ఎస్.ఎస్.ఎన్.రాజు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**తేది: 11-08-2018,** ఎన్.వి.నరసింహం